# రూట్ కాజ్



కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకొనేవారికి ఉచిత సౌకర్యాలు. పేపర్‌లో ఈ హెడ్డింగ్ చూసి ఆసక్తితో చదివేలోగా కాఫీ తెచ్చాడు సర్వర్.

శేఖర్ పేపర్‌ను ఒక చేత్తో పట్టుకొని, ఓరకంట చూస్తూనే కాఫీ సిప్ చేయసాగాడు.

"ఏమిట్రా, కాఫీ అయినా తాగకుండా చదివేస్తున్నావే?" పేపర్ లాక్కున్నాడు సుధీర్.

ఇద్దరూ కాఫీ తాగి బయటపడ్డారు. ఇద్దరూ మంచి స్నేహితులే కాకుండా, రూమ్మేట్స్‌కూడాను. ఇద్దరూ ఎం.ఏ. చదివిన నిరుద్యోగులే.

"ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా ఈ సమస్య సమసిపోలేదంటే, మన దేశ జాడ్యానికిదొక తార్కాణం కాదంటావా?" సుధీర్.

"నీలాంటి వాళ్ళు 'కట్నం' తీసుకోనంటే ఓ 'క్యూ'లో వెళ్తున్నారు ఆడపిల్లల తండ్రులు. అంచేత నవ్వుకుంటున్నారు చల్లగా" శేఖర్.

"నో...నో... నేను కట్నం తీసుకోను. అంతేకాకుండా వరకట్న నిర్మూలనకి నా శక్తికొద్దీ శ్రమిస్తాను" ఉద్రేకంగా అన్నాడు సుధీర్.

గలగలా నవ్వాడు శేఖర్

"ఒరేయ్! ఆశయాలు ఏర్పర్చుకునే ముందు, ముందూవెనక ఆలోచించాలిరా! నీకంటే ముందు ఎంతోమంది ఇలానే అన్నారు. ఆఫ్టరాల్ నువ్వెంత. రేపు మీనాన్న నీకు తెలియకుండా కట్నం తీసేసుకుంటే ఏంచేస్తావ్?"

"పాయిజన్ తాగి చస్తాను."

"ఛఛ... అదేంట్రా?"

"పెళ్ళి చేసుకుంటే కట్నం తీసుకోకుండానే చేసుకుంటాను. లేకపోతే పెళ్ళే చేసుకోను" దృఢంగా అన్నాడు సుధీర్.

ఈసారి నిజంగా ఆశ్చర్యపోయాడు శేఖర్.

ఇద్దరూ రూమ్ చేరుకున్నారు.

లైట్ ఆన్ చేశాడు కరెంట్‌లేక వెలగలేదు బల్బ్.

కొద్దిక్షణాల్లో కొవ్వొత్తి వెలిగించాడు సుధీర్.

టైమ్ పదిన్నర అయింది.

అప్పుడే చూసిన సినిమాలో కథాంశంకూడా అదే అవడంతో ఆలోచిస్తూనే నిద్రపోయాడు సుధీర్.

★ ★ ★

సుధీర్ మనస్తత్వం బాగా తెలుసు శేఖర్‌కు. గొప్ప పట్టుదల ఉన్న వ్యక్తి. తల్చుకుంటే ఏ సమస్యనయినా రూపుమాపగలడు. అతడి మూలంగా సమాజం బాగుపడుతుంది......

కాని తన గతి ఏమవుతుంది?

'సుధీర్‌కు తెలియకుండా ఎంతమంది ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేశాను. కట్నాలలో కమీషన్స్ ఎన్నిసార్లు కొట్టాను? ఇంత నిరుద్యోగంలో నిజంగా ఆ కమీషన్స్ ఎంతగా ఆదుకొంటున్నాయి? కడుపుకింత అన్నం పెట్టేది ఆ కమీషన్‌లేకదా! మరి ప్రస్తుత కర్తవ్యం? కాదు... బ్రతుకు? ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయింది శేఖర్‌కి.

కొవ్వొత్తి కరిగిపోయింది. ఆ చీకటిలో చీకటి నీడతో శేఖర్ వెంటనే లేచాడు మంచం మీంచి.

కప్‌బోర్డ్‌లో ఉన్న కత్తితీశాడు. అంతలోనే పక్కకు ఒత్తిగిల్లాడు సుధీర్. గట్టిగా వీపుపై పొడిచాడు. కెవ్వున అరిచాడు సుధీర్. చేతులనిండా రక్తం. వికటాట్టహాసం చేశాడు... అలా నవ్వుతూనే ఉన్నాడు.

చటుక్కున తెలివొచ్చింది శేఖర్‌కి.

గదంతా వెలుగు.

గుండెను భయంతో చిక్కబట్టుకొని చేతులవైపు చూసుకున్నాడు.

"హమ్మయ్య అంతా కలన్నమాట పీడకల భగవాన్ ఎప్పుడూ అలా కాకూడదు" సుధీర్ మంచం దగ్గరకెళ్ళాడు.

సుధీర్ నుదిటిపై ముద్దు పెట్టుకున్నాడు.

సుధీర్‌కు తెలివొచ్చేసింది.

"చటుక్కున లేచాడు.

'సుధీర్... నా సుధీర్" శేఖర్ అలా అంటూంటే ఆశ్చర్యపోయాడు.

"ఏమిటిరా ఈ ఆనందం?" సంశయంగా సుధీర్.

"ఆనందమేరా! ఓ పీడకల వచ్చింది" శేఖర్.

కల గురించి, తన గురించి వివరంగా చెప్పేశాడు.

"అంటే నువ్వు తెలియకుండానే, ఇన్నాళ్ళూ ఇంత అంతర్నాటకం ఆడావన్నమాట" సుధీర్ ఆశ్చర్యానికి అంతులేదు.

"అవును" నిరుద్యోగిగా నువలేక, అలా బతకడమే 'సులభం' అనుకున్నాను. "కాని, రేపట్నించి నీతో సహకరిస్తాను" శేఖర్‌లో పశ్చాత్తాపం.

"థాంక్స్" సుధీర్ అన్నాడు.

గడియారం జయగంటలా మూడుసార్లు కొట్టింది.



"ఆరేయ్ దమ్ముంటే, ఆ రాణిని పలుకరించరా?" చెప్పాడు రణధీర్ ప్రతాప్‌తో.

"బెట్".

"ఆ బెట్... హండ్రెడ్ రుపీస్...."

"అక్కా!.... టైమెంతయింది?"

"పది".

ఎ.ఎస్.ఎస్. గుప్త తెనాలి.